రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష : డిఈఓ

**వికారాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** జిల్లాలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తెలిపారు. జిల్లాలో మొత్తం 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వికారాబాద్ పట్టణంలో 4, తాండూర్ పట్టణంలో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రాత పరీక్షకు 1026 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 975 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆమె తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసి పరీక్షలను సజావుగా ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడం జరిగిందని డీఈఓ తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున స్కాలర్షిప్ వస్తుందని, వికారాబాద్ జిల్లాకు 74 స్కాలర్షిప్స్ మంజూరయ్యాయని, పరీక్ష రాసిన విద్యార్థుల నుండి 74 మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపాదిక మీద ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపిక ప్రక్రియ మొత్తం రాష్ట్రస్థాయిలో జరుగుతుందని వికారాబాద్ జిల్లా ప్రభుత్వ పరీక్షల ఇన్చార్జి కె.రాంరెడ్డి తెలిపారు.

## ఘనంగా సిపిఎం 6వ మహాసభలు

**ఘట్కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలాకు ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొమటి రవి, ఎర్ర అశోక్లు పిలుపునిచ్చారు. ఘట్కేసర్లో ఆదివారం సీపీఎం మండల 6వ మహాసభలు కామ్రేడ్ సీతారాం ఏచూరినగర్లో జరిగాయి. ఈసందర్భంగా మహాసభ ప్రారంభసూచికంగా సీపీఎం జెండాను కె.చంద్రమోహన్ ఎగురవేశారు. అనంతరం అమరవీరులకు 2 నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. మహాసభకు శ్రీకాంత్రెడ్డి, చంద్రమోహన్లు అధ్యక్షత వహించగా కొమటి రవి, ఎర్ర అశోక్లు మాట్లాడుతూ గడిచిన 3 సంవత్సరాల కాలంలో సీపీఎం నిర్వహించిన ప్రజాసంఘాల కార్యక్రమాలపై మండల పార్టీ కార్యదర్శి సబిత నివేదిక సమర్పించారు.
ఈమహాసభలో ఘట్కేసర్ మండల నూతన కమిటీని 8 మంది సభ్యులతో ఎంపిక చేశారు. నార్కట్పల్లి సభిత రెండోసారి మండల కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు. కమిటీ సభ్యులుగా చింతల యాదయ్య, కళ్లెం శ్రీకాంత్రెడ్డి, కొయ్యడ చంద్రమోహన్, ఎన్.ఉదయ్, కడమంచి యాదగిరి, నాగమణి, అలివేలను నియమించారు.

# కబ్జా కోరల్లో సర్పన్పల్లి ప్రాజెక్టు..

## ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు రిసార్టులు చోద్యం చూస్తున్న అధికారులు


లావుణి పట్టా భూమిలో రిసార్టు వారు ఏర్పాటు చేసిన గూడారాలు

**వికారాబాద్,నవంబర్ 24, ప్రభాతవార్త:** రైతుల కల్పవల్లిగా పేరొందిన సర్పన్పల్లి ప్రాజెక్టు బడా బాబుల కబ్జా చెరలో బందీఅయింది. రైతులకు రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరందించే సర్పన్పల్లి ప్రాజెక్టు నీరు ఇక మీదట రైతుల పొలాల్లో పారడం కష్టతరంగా మారింది. ప్రాజెక్టు ఎప్పుడు జళ కళను సంతరించుకోవడంతో పర్యాటకులను ఎంతగానో ఆకర్షించేది. దీంతో కొంతమంది బడాబాబుల కన్ను ప్రాజెక్టు పై పడింది. ప్రాజెక్టుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను లీజు అగ్రిమెంట్ పేరుతో కొనుగోలు చేసుకుని చెరువు శిఖం భూమిని సైతం కబ్జా చేశారు. అంతటితో ఆగకుండా చెరువులోనే అక్రమంగా నిర్మాణాలు చేపట్టి నగరం నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించి సొమ్ము చేసుకుంటున్నారు. వికారాబాద్ మండలం సర్పన్పల్లి, గొట్టిముక్కుల, గోధంగూడ గ్రామాల పరిధిలో ఉన్న సర్పన్పల్లి ప్రాజెక్టు రైతుల పాలిట కల్పవల్లిగా పేరొందింది. గతంలో మిషన్ కాకతీయ పనులు చేపట్టి కుడి, ఎడమ కాల్వలు అభివృద్ధి పరిచి పలు గ్రామాల రైతులకు రెండు పంటలకు సరిపడా సాగు నీరందించేందుకు అధికారులు కృషి చేశారు. దీంతో వర్షా కాలం పంటలు పోను..మిగతా రెండు పంటలు సైతం ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆయకట్టు రైతులు పంటలు పండించుకునే వారు. అయితే ప్రాజెక్టు చుట్టూ ఉన్న పట్టా భూములను కొంతమంది రియల్ వ్యాపారులు కొనుగోలు చేసి చిన్నపాటి రిసార్టులు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించి వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వ భూమి మాత్రమే ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో మిగిలి ఉంది. ఈ ప్రభుత్వ భూమిని గత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు వ్యవసాయం చేసుకునేందుకు లావుని పట్టాలు ఇచ్చి పంపిణీ చేసింది. సర్పన్పల్లి ప్రాజెక్టు చుట్టూర ఎలాంటి పట్టా భూములు లభించకపోవడంతో లావుని పట్టా భూములపై బడా బాబుల కన్ను పడింది. వ్యవసాయం చేసి పంటలు పండించుకునే రైతులకు డబ్బులు ఎర వేసి వారి వద్ద నుంచి లీజు అగ్రిమెంట్ పేరుతో లోపాయికారి ఒప్పందం చేసుకుని రిసార్టును ఏర్పాటు చేసి పర్యాటకులకోసమని అక్రమ నిర్మాణాలు సైతం చేపట్టారు. సేంద్రియ వ్యవసాయం చేస్తామంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి అక్రమంగా రిసార్టును కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. లావుణి పట్టాలు అక్రమంగా కొనుగోలు చేయడంతో పాటు చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. రాత్రి సమయాల్లో చెరువులో బోటింగ్ వంటివి చేసి చట్ట వ్యతిరేఖ పనులకు పాల్పడుతున్నట్లు చుట్టూర ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.

### రిసార్టు జోలికి వస్తే సీన్ మారిపోద్ది....

గోధంగూడ రెవెన్యూ పరిధిలోని 18 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు పంపిణీ చేశారు. నగరానికి చెందిన కొందరు రియల్టర్లు సర్పన్పల్లి ప్రాజెక్టు పక్కన కొంత పట్టాభూమిని కొనుగోలు చేసి రిసార్టులు ఏర్పాటు చేశారు. పక్కనే నిరుపేద రైతులకు పంపిణీ చేసిన లావుణి పట్టా భూములు ఉండటంతో వాటిపై ఓ రిసార్టు యజమాని కన్ను పడింది. చెరువుకు ఆనుకుని ఉన్న లావుణి పట్టా భూములను తాను వశం చేసుకుంటే రిసార్టుకు వచ్చే పర్యాటకులను చెరువులో బోటింగ్ చేయించి మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని భావించి లావుణి పట్టాలు పొందిన రైతులను సైతం సదరు రిసార్టు యజమాని ప్రలోభపెట్టాడు. వారి వద్ద నుంచి లీజు అగ్రిమెంట్ పేరుతో లోపాయికారి ఒప్పందం చేసుకుని రిసార్టును మరింత విస్తరించాడు. అంతటితో ఆగకుండా చెరువుకు సంబంధించిన ఎఫ్టీఎల్ హద్దు రాళ్ళను తొలగించి శిఖం భూమిని సైతం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టాడు. ఈ విషయమై గతంలో ఉన్న తహసీల్దార్ రవీందర్ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో, సదరు రిసార్టు యజమాని పలుకుబడి ఉపయోగించి తహసీల్దార్ ను బదిలీ చేయించాడనే చర్చనీయాంశమైంది. దీంతో తదుపరి వచ్చిన అధికారులు సంబంధిత రిసార్టు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటేనే జంకుతున్నారు. అధికారులను సైతం బెదిరింపులకు గురి చేయడంతో అటు వైపు ఏ ఉన్నతాధికారి కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.


శిఖం భూమిలో పర్యాటకుల కోసం ఏర్పాటు చేసి క్యాంప్ ఫైర్


లావుణి పట్టా భూమిలోంచి రిసార్టు వారు ఏర్పాటు చేసుకున్న దారులు


ప్రాజెక్టులో బోటింగ్ కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలు, సిద్ధంగా ఉన్న రైడింగ్ బైక్లు


ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్సును తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్

## సర్వే డేటా ఎంట్రీ ఎంతో కీలకం

### డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు

### ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** సర్వే డేటా ఎంట్రీ కీలకమైనదని, డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైనదని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయని, వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలల్లో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని, డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వికారా బాద్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో..


మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 24, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదు చాలా కీలకమైందని, ఎవరైనా డోర్ లాక్ చేసి వెళ్లితే ఫోన్లో సమాచారం సేకరించాలని, వారిని అందుబాటులో ఉండాలని కోరాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సూచించారు. ఆదివారం ఆయన సర్వే నమోదు విషయంపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే వివరాలను తీసుకుని క్రమబద్ధీకరించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధీకరించుకోవాలన్నారు. సర్వే నమోదు పూర్తి కావస్తుందని పకడ్బంధీగ ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సర్వేలో నమోదు చేయాలన్నారు. అదే విధంగ కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అవుతున్నాయని, పాఠశాలల ఆహారం, పరిశుభ్రతలపై సిఎం, మంత్రివర్గం ప్రత్యేక దృష్టి సాధించిందని, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు రాకుండ ఉండటానికి ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను కూడ పెంచిందన్నారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రత వంటి విషయాలపై కార్యచరణ రూపొందించి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, జిల్లా సంబంధిత అధికారి పాల్గొన్నారు.



## ప్రదర్శనలు అదుర్స్

**శామీర్పేట, నవంబరు 24, ప్రభాతవార్త**
తూంకుంటలోని పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. శామీర్పేట మండలం తూంకుంటలోని విజ్ఞానభారతి హైస్కూల్ విద్యార్థులు వినూత్న తీరులో అందరిని ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు, పూర్వపు పద్ధతులు అలవాట్లను చూపుతూ విద్యార్థులు ప్రదర్శనలు చేయటం అందరిని ఆకర్షింపజేశాయి. స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్, వైజ్ఞానిక ప్రదర్శనలు ఆధునిక పరికరాలతో, పూర్వం వాడిన సాంప్రదాయ పరికరాలతో ప్రదర్శనలు చేయటం అందరిని ఆకట్టుకున్నాయి. సైన్స్తో పాటు అన్ని సబ్జెక్టులపై తయారు చేసిన పరికరాల ప్రదర్శనను అందరు తిలకించారు. మారుతున్న సమాజంలో విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా విజ్ఞాన్ భారతి స్కూల్ విద్యార్థులు రాణిస్తుండటం, అదే విధంగ క్రీడారంగంలో, కళా రంగంలోనూ జాతీయ స్థాయిలో రాణించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఎస్ఎల్సి కార్యక్రమాన్ని నిర్వహించటం పట్ల విద్యార్థుల్లో మరింత ప్రతిభను చూపుతూ ప్రోత్సాహం కూడ అందించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, అంజనేయులు, వినోద్, కె.శ్రీనివాస్రెడ్డి, మండల కార్యదర్శి జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి, వైస్ప్రిన్సిపల్ వంశీగౌడ్, హెచ్ఎం సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ యువ నాయకులు


మినీ స్టేడియంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## మినీ స్టేడియానికి మహర్దశ

### అభివృద్ధికి రూ.2.70 కోట్ల నిధులు మంజూరు

### హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్, నవంబరు 24 (ప్రభాతవార్త) :** షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పట్టణ కాంగ్రెస్పార్టీ యువ నాయకులు, పార్లమెంటరీ యువజన సంఘం అధ్యక్షుడు కె.పురుషోత్తం రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, స్పోర్ట్స్ చీఫ్ ప్యాట్రన్ కబీర్ అహ్మద్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు చిన్న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా క్రీడాభిమానులకు యువకులకు ఇచ్చిన హామీ ప్రకారం మినీ స్టేడియం అభివృద్ధి కోసం రూ.2.75 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారని, ఇది ఎంతో శుభ పరిణామమని వారు పేర్కొన్నారు. రూ.2.75 కోట్ల నిధులతో స్టేడియంలో ప్రహరీగోడ నిర్మాణం, అథ్లెటిక్ ట్రాక్, వాకర్స్ ట్రాక్, అన్ని పరికరాలతో జిమ్ సౌకర్యం, ఇంటర్నెట్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన హామీ ప్రకారం క్రీడాభిమానుల కోసం పట్టణ ప్రజల కోసం ఈ సదుపాయాలు ప్రభుత్వం ద్వారా కల్పిస్తుండడం గొప్ప విషయమని, నియోజకవర్గ ప్రజల తరుపున, క్రీడాభిమానుల తరుపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే క్రీడలకు మహర్దశ

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే క్రీడలకు మహర్దశ ఏర్పడిందని పార్లమెంటరీ యువజన సంఘం కె.పురుషోత్తం రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, స్పోర్ట్స్ చీఫ్ ప్యాట్రన్ కబీర్ అహ్మద్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు చిన్న మీడియాతో మాట్లాడారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పైకా పేరిట క్రీడలు నిర్వహించి మండలానికి రూ.2 కోట్లు, గ్రామానికి రూ.5 లక్షల చొప్పున కేటాయించి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. ఆ తర్వాత మాజీ మంత్రి డాక్టర్ పి. శంకర్ రావు హయాంలో షాద్నగర్ మినీ స్టేడియానికి శంకుస్థాపన చేసి స్టేడియం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి హయాంలో మినీ స్టేడియం అభివృద్ధి కోసం రూ.2.75 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు విడుదల చేశారని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో 7.17 ఎకరాల భూమిని స్టేడియం కోసం ప్రభుత్వం కేటాయింపు చేసిందని, త్వరలోనే అక్కడ కూడా పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మినీ స్టేడియానికి నిధులు మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, క్రీడాభిమానులు, హర్షం ప్రకటించారు. స్టేడియం అభివృద్ధి కోసం సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు.



## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**శంకర్పల్లి, నవంబర్ 24 ప్రభాత వార్త**
సామాజిక సమరసత ఆధ్వర్యంలో శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డిఎంఆర్ గార్డెన్స్లో కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 132 కుటుంబాలు, వివిధ గ్రామాల భక్తుల చేత పూజారులు పవన్ పంతులు పూజ నిర్వహించారు.



## తరిగిపోతున్న పశుసంపద

### పోషన తగ్గింది.. వియోగం పెరిగింది

**నవాబుపేట నవంబర్ 23,ప్రభాతవార్త :** పాడి పశువుతో తులతూగే పల్లెల్లో రోజు రోజుకు పశు సంపద తగ్గుతోంది. వ్యవసాయంలో యంత్రాల ఉపయోగం పెరగాక కాడెద్దుల సంఖ్య కూడా ఘననీయంగా తగ్గుముఖం పట్టింది. గ్రామాల్లో ప్రతి ఇంటి ముందు పశువులు దర్శణమిచ్చేవి నేడు పశువుల జాడ కరువైయింది. రైతులు, రైతు కూలీలు పశువులను ఇష్టంగా పోషించేవారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నారంటే వారికి స్వచ్ఛమైన పాలు అంధించాలన్న భావనతో ఖచ్చితంగా ఒక ఆవు, లేదా గేదెను పోషించేవారు. పసి పిల్లలకు స్వచ్ఛమైన పాలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిదదేవారు. నేడు కృత్రిమ పాలు పట్టి చేతులు దులుపుకుంటున్నారు. పాడి పశువులు ఉన్న ఇల్లు లక్ష్మీదేవితో కలకలలాడేదని గ్రామీణ ప్రజలు నమ్మేవారు. పశు పోషణ నేడు భారంగా మారింది. అదే విధంగా అదనపు ఆదాయం కోసం మేకలను, నాటు కోళ్ళను కూడా ఇష్టంగా పోషించేవారు. రైతు కూలీలు మేకలను పోషించి వాటిపై వచ్చే ఆదాయంతో నగలు చేయించుకునేవారు ఇతరాత్ర అవసరాలకు వినియోగించేవారు. నాటు కోళ్ళను సహితం ప్రతి ఒక్కరు పెంచుకునేవారు. నాటు కోళ్ళ మాంసమంటే నేటికి నోరురించే వంటకమం కావడం విశేషం. అయితే గ్రామాల్లో పరిస్థితులు మారాయి. ఈ నేపథ్యంలోనే కోళ్ళ పెంపకం తగ్గుముఖం పటింది. గతంలో కోళ్ళు అందిరి ఇళ్ళలో ఉండేవి ఒకరి కోళ్ళు ఒకరి ఇళ్ళముందు తిరుగుతూ జీవించేవి. అయితే ప్రస్తుతం కొందరి వద్దనే కోళ్ళు ఉండటంతో ఇతరులు వాటిని ఇళ్ళముందుకు రానివ్వకుండా షరతులు పెడుతున్నారు. దీంతో గొడవలు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో కోళ్ళ పెంపకంపై ఆసక్తి తగ్గిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో నాటుకోళ్ళకు మంచి డిమాండ్ ఉంది. అదే విధంగా విరివిగా బ్రైలర్ కోడి మాంసం కూడా లభించడంతో దానితో సరిపెట్టుకుంటున్నారు. కొందరు ప్రధాన ఆదాయ వనరులకోసం నాటుకోళ్ళ ఫాంలు ఏర్పాటు చేసి కోళ్ళను పెంచుతున్నారు. ఇదే తరహాలో ప్రభుత్వం రాయితీపై అంధిస్తున్న గిరిరాజ తదితర జాతుల కోళ్ళను కూడా ఫాంలల్లో పోషిస్తూ ఉపాధి కూడా పొందుతున్నారు. మేకల పోషణ కూడా భారంగా భావిస్తున్న గ్రామీణ ప్రజలు వాటిని ప్రధాన ఆదాయం అనుకున్న వారు పోషిస్తున్నారు. దీంతో వాటి సంఖ్యకూడా తగ్గుముఖం పట్టింది. సాదారణ మేకల స్థానంలో కూడా కృత్రిమ సంతతికి చెందిన మేకల ఫాంలు ఏర్పాటు చేసి పోషిస్తున్న తీరు కొనసాగుతోంది. ఈ మాంసంకు పెద్దగా ఆసక్తి చూపకపోయినా విధిలేక తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాడి పశువుల పోషన కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రజలు సహితం స్వచ్ఛమైన పాలకోసం ఆరాటం తప్పడంలేదు. కొందరు శ్రమఅనుకోకుండా పాడి పశువులను పోషిస్తూ స్వచ్ఛమైన పాలను వినియోగిస్తున్నారు. పాకెట్ పాలల్లో తగిన పోషకాలు ఉండవని నమ్మిన వాళ్ళు పాడి పశుపోషణపై ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయం కోసం కాడెద్దుల అవసరం అనివార్యం ఈ నేపథ్యంలో పెద్దకారు రైతులు కొందరు ఎద్దులను పోషిస్తున్నారు. ప్రస్తుతం కాడెద్దుల ధరలు అధికమొత్తం ఉన్నాయి. వ్యవసాయానికి పనికివచ్చే రెండు ఎద్దుల ధర దాదాపుగా లక్ష రూపాయలకు పైగా తగ్గకుండా ఉంది. అదే విధంగా పాడి పశువుల ధరలు కూడా అధికంగానే ఉన్నాయి. ఐదు లీటర్ల పాలు ఇచ్చే జర్సీ ఆవు ధర దాదాపు 50 నుండి 70 వేల వరకు పలుకుతోంది. పాడి గెదె ధర సహితం అధికంగానే ఉన్నాయి. ఒక గెదె ధర 60 నుండి లక్ష రూపాయల వరకు ఉంది. అయితే ప్రజలకు స్వచ్ఛమైనా పాలు అందించాలంటే రాయితీతో కూడిన రుణాలను అందించి పాడి పశువులను కొనుగోలు చేయించి పాడి పశుసంపదను వృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


సంతలో క్రయ విక్రయాల కోసం తరలించిన పశువులు


ప్రధాన ఆదాయం కోసం పోషిస్తున్న మేకల మంద

## పంచవటి క్షేత్రంలో భక్తుల సందడి

**మంజీరా నది, పంచవటి క్షేత్రాలలో కార్తీక దీపాలు**



మంజీరా నది వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

**న్యాల్‌కల్, నవంబరు 24, ప్రభాతవార్త:** కార్తీక మాసం ఆఖరి ఆదివారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలోని పంచవటి క్షేత్రం (గంగామాత, సర్వస్వతి దేవి, ద్వాదశజ్యోతిర్లింగాలు, వెంకటేశ్వర, సాయిబాబ, సూర్యభగవానుడు), మంజీర నది తీరం భక్తులతో సందడిగా మారింది. కార్తీక మాసంలో నది స్నానాలు ఆచరిస్తే శుభం కలుగుతందని పురాణాలు ఘోషిస్తుండటంతో రాఘవాపూర్ గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీరా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి నదిలో వదిలారు. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు పంచవటి క్షేత్రాల్లో ఆర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు.

## బల్కంచెల్క తండాలో బోనాల ఊరేగింపు

**నిజాంపేట్, నవంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బల్కం చెల్క తండాలో కొనసాగుతున్న విశ్వపాలిని జ్వాలా ముఖి భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయవార్షికోత్సవ ఉత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తండాలోని మహిళలు నిండు కలశాలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయంలో కుంకు మార్చన పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మూడు రోజుల పాటు ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త, రవాణా శాఖ డిప్యూ టీ కమీషనర్ మూడ్ కిషన్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగాయి. ఉత్సవాలను తిలకించేందుకు తండా వాసులతో పాటు పరిసర తండాల నుంచి గిరిజనులు పెద్దసంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రవీందర్‌ను పరామర్శిస్తున్న జిఎంఆర్ చైర్మన్

**-50వేల ఆర్థిక సహాయం ప్రకటన**



నాగధర్ వాసిని పరామర్శిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చెందర్

**నిజాంపేట్, నవంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగధర్ గ్రామానికి చెందిన చింతకింది రవందర్ అనారోగ్యం (ఇన్‌ఫెక్షన్) కారణంగా ఒక కాలు తీసివేసినట్లు తెలుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చెందర్ ఆదివారం రవీందర్ నివాసానికి చేరుకుని పరామర్శించారు. రవీందర్‌కు 50వేల రూపాయల ఆర్థిక సహాయం చేసేందుకు మచ్చేందర్ ముందుకు వచ్చారు. మచ్చెందర్ వెంట తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు అంజయ్య, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు, నమ్లిమెట్ మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, రుద్రార్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్కే గంగారం ముదిరాజ్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్, జిఎంఆర్ సంస్థ ప్రతినిధి గుబ్బపు శ్రీనివాస్, నాయకులు రవీందర్, అశోక్, పాలబోయిన రాములు పాల్గొన్నారు.

## నేడు రుక్మిణి పాండురంగడి కళ్యాణం



ఉత్సవాలకు ముస్తాబైన రుక్మిణి సమేత పండురంగ స్వావి

**సిర్గాపూర్, నవంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతర్గాంలో శ్రీ గజేంద్ర ఆశ్రమంలో ఈ నెల 25న శ్రీ గురు హబాపాకరణ్ గజేంద్ర భారతిమహారాజ్ ఆధ్వర్యంలో రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం11.21 గంటలకు రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవం ప్రతి సంవత్సరం లాగే ఈ మారు సైతం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవం ప్రతి సంవత్సరం వేరే వేరు భక్తులు నిర్వహిస్తూ రావడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ మారు పాండురంగ స్వామి తరఫున పోల్కం నరసింహులు, నరసవ్వ దంపతులు, శ్రీ రుక్మిణి మాత తరఫున ఈగె మొగులయ్య, లక్ష్మి దంపతులు వియ్యంకులుగా వ్యవహరించనున్నారు. కళ్యాణోత్సవాన్ని తిలికించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని ఉత్సవ కమిటి బాధ్యులు సూచించారు.

## నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ సంబరాలు



ఎంపి శెట్కార్ నివాసం వద్ద సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు24, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థులువిజయం సాధించడంతో ఆదివారం పట్టణం లోని ఎంపి సురేశ్‌కుమార్‌శెట్కార్ నివాసం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహీర్ అలీ ఆధ్వర్యంలో నాయకులు పటాకులు కాలుస్తూ మిఠాయిలు తిని పించుకుంటూ ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ మాట్లాడుతూ నాందేడ్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జిగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ చేసిన ప్రచారంతో ఎంపి అభ్యర్థి బలవంత్ రవీందర్ చవాన్ విజయం సాధించారని, వాయనడాలో ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో తొలిమారు పార్లమెంట్ తలుపుతు తట్టనున్నారని ఆనందంవ్యక్తం చేశారు. కార్య క్రమంలో నాగల్‌గిద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, మాజీ జడ్పీటిసి సభ్యులు చందర్ నాయక్, నాయకులు నారాయణరెడ్డి, జ్ఞాన్‌రెడ్డి, బక్షిరాం నాయక్, వైజనాథ్ పాటిల్, హవప్ప, రాజు కేశ్వర్ పాల్గొన్నారు.

## మహిళా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 4వ తారీఖున సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారుల జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి రమేష్‌లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 4న మెదక్ మండలం మాచారంలో కల్పవన్ వెంచర్‌లో క్రీడాకారులఎంపికకొనసాగుతుందన్నారు. పూర్తివివారలకు 9010735121 లను సంప్రదించాలాన్నారు.

# ఆర్టీసి బస్టాండ్‌లో కి'లేడీ'..

**-బంగారు ఆభరణం దొంగిలించిన మహిళను పోలీసులకు అప్పగింత**



మహిళను ఫోన్ చేసి పోలీసులకు అప్పగిస్తున్న కండక్టర్, డ్రైవర్‌లు

**వికారాబాద్ రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త:** బస్టాండ్‌లో బస్సులు సమయానికి రాలేవన్న తొందరకొందరిది. త్వరగా గమ్యా నికి చేరుకోవాలనే తాపత్రయం మరికొందరిది. ఇలా ఎవరి తొందరలో వారు ఉంటే..ఓ కిలేడి మాత్రం అలాంటి తొందరపాటు ఉన్న మహిళ లనే టార్గెట్‌చేస్తూ నగలు దోచేస్తది. ఈ సంఘటన వికారాబాద్ బస్టాండ్‌లో ఆదివారంచోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఆదివారం ఉదయం వికారాబాద్-సదాశివపేట్ వెళ్ళే బస్సులోకి ఆదరా బాదరగా వచ్చి ఓ మహిళ ఎక్కింది. పట్టణంలోని ఎంఆర్‌పీ చౌరస్తా వద్దకు రాగానే ఆదరాబాదరగాబస్సు దిగిపోయింది.అంతలోనే ఓమహిళ ప్రయాణి కురాలు మెడలో ఉన్న బంగారు ఆభరణం పోయిందంటూ లబో దిబోమని అరవసాగింది. ఈవిషయాన్ని గమనించిన కండక్టర్ రవి కుమార్ బస్సు ఆపమని డ్రైవర్ అరుణ్ కుమార్‌కు చెప్పడంతో ఎంఆర్‌పీ చౌరస్తాలో బస్సు నిలిపివేశారు. బంగారు ఆభరణం దొంగిలించి వెళ్తున్న మహిళను కండక్టర్, డ్రైవర్‌లు గుర్తుపట్టి సదరు మహిళను నిలువరించారు. వెంటనే బాధిత మహిళ దొంగిలించిన ఆభరణాన్ని గుర్తుపట్టి సదరు మహిళకు చివాట్లు పెట్టింది. దొంగతనం చేసిన మహిళపై డయల్ 100 కు పోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ లు తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ కండక్టర్ రవికుమార్, డ్రైవర్ అరుణ్‌కుమార్ లను అభినందించారు.

# కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొంటాం..

**-దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు**
**-పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి**

**కుల్కచర్ల, నవంబరు 24, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొంటామని, దళారుల చేతుల్లో మోసపోవద్దని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిట్టుబాటు ధర కల్పించిందని సన్న వడ్లకు అదనంగా క్వింటాలుకు 500రూపాయలు బోనస్‌గా అందిస్తుందని వారు తెలిపారు. దళారుల ు నమ్మి మోసపోవద్దని వారు అధిక కమిషన్ వసూలు చేసి రైతులకు మోసం చేస్తారని, రైతులు ఈ విషయాన్నీ గమనించి ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర పొందాలని వారు సూచించారు.కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, మాజీఎంపిటిసిచెలిమిళ్ళ ఆనందం, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఉపసర్పంచ్ కుమ్మరి వెంకటయ్య, ఉమా శంకర్ స్థానిక మాజీఎంపిటీసీ సత్యనారాయణ, భూపాల్ పాల్గొన్నారు.

## కార్తీకంలో ఘనంగా భక్తుల శివాభిషేకం

**ఘట్‌కేసర్, నవంబరు24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదూబాద్‌లోని శ్రీభవాని సమేత శ్రీరామలింగేశ్వరసా ్వమికి భక్తులు భక్తి, శ్రద్దలతో అభిషేకం చేశారు. కార్తీక మాసంలో చివరి ఆదివారం సందర్భంగా శివలింగానికి పలువురు భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంజరిబస్తీలోని శ్రీరామలింగేశ్వం ్స్వామికి నిత ్యం భక్తులు విశేష పూజలు చేస్తున్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ కుమా రశర్మ ఆధ్వర ్యంలో స్వామికి రుద్రాభిషేకం చేసి పంచామృతంతో అభిషేకం చేశారు. పాలు, పెరుగు, తెనె,నెయ్యి,విబూతి, పసుపు,కుంకుమ ,పూలు, బిల్వదళాలతో అభిషేకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. శివలింగానికి అభిషేకం చేయడం ద్వారా పాపాలు నశించి పుణ్యఫలితం కల్గుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సామల భవాని అమర్, సామల నవీన్, బాలమణి, పొత్కని మల్లికార్జున్‌రాజు, రాకేశ్, సామల వెంకటేశ్, సరిత, కందారి నర్సింహ్మా, రోహిణి, సౌజన్య, శ్రీనివాస్, సారికా, సాయిప్రసన్న, రూప పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి గెలుపుతో హర్షాతిరేకాలు

**ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ విభజిత కుట్ర రాజకీయాలకు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. చౌదరిగూడ విజయపురికాలనీ చౌరస్తాలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి నినాదాలు చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించడం, ఉపఎన్నికల్లో బిజెపి గెలుపొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ కుట్రలతో ప్రజల మధ్య విభజన రాజకీయాల ద్వారా లబ్ధి పొందాలని చూసినప్పటికి దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు మోడీ నాయకత్వంలోనే దేశం సురక్షితంగా ఉంటుందని నమ్మి ఎన్నికల్లో పట్టం కడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిరుడి రామరావు, నాయకులు గొంగళ్ల బాలేశ్, బసవ రాజుగౌడ్, సురేశ్‌నాయక్, రావుల శ్రీకాంత్, జగదీష్‌గౌడ్, సత్యనారాయణ, మహేశ్, వెంకటేశ్, కరుణాకర్, బిక్షపతిగౌడ్, స్నేహ మహేశ్, యాదగిరి, శివకుమార్, అజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

## విలీన గ్రామాల్లో వీధిదీపాల ఏర్పాటు

**ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ వీధిదీపాలకు మరమ్మత్తు పనులు చేయించారు. గత కొంతకాలంగా పలు గ్రామాల్లో లైట్లు వెలగక చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా తెలియజేశారని తెలిపారు. విలీన గ్రామాలు ఘణాపూర్, లింగాపూర్, అవుషాపూర్, అంకుశాపూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ తన సొంత ఖర్చులతో 54 విద్యుత్‌లైట్లు వేయించి ప్రజల సమస్యను తీర్చారు. మరో కొన్ని చోట్ల కూడా లైట్లు వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు నానవత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, బత్తుల కృష్ణగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, వామన్‌రెడ్డి, సల్మాన్‌ఖాన్ తదితరులు.

### ఈ సేవ కేంద్రం ను ప్రారంబించిన జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య

**నర్సాపూర్ నవంబర్ 24. ప్రభాతవార్త.** నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఆదివారం ఈ సేవ కేంద్రంను నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య, మాట్లాడుతూఈ సేవ కేంద్రాల ద్వారా సత్వరంగా కక్షిదారులు, న్యాయవాదులు కోర్టు వెలువర్చిన తీర్పుల ధ్రువీకరణ పత్రాలను, జమానత్ పత్రాలను (షూరిటీలను) కృత్రిమ మేధస్సు ద్వారా పొందవచ్చని అన్నారు, అదేవిధంగా కక్షిదారులు పలు రకాల సేవలను ఈ సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చు అన్నారు.అంతేగాక చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లింపులను ఆన్లైన్లో కట్టుటకు వీలు కల్పించడం. కక్షిదారులకు ఎన్నో రకాల సేవలనుఅందించేందుకుగాను ఈ సేవ కేంద్రం యొక్క ప్రధాన ఉద్దేశమని న్యాయమూర్తి సిరి సౌజన్య అన్నారు.ఈ మేరకు ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది పి. సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. శ్రీధర్ రెడ్డి, నర్సాపూర్‌జూనియర్ సివిల్ డెడ్ కోర్టు సూపరిండెంట్ పద్మావతి, న్యాయవాదులు వి. ప్రభు, సాయిరాం, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు. ప్రత ఒక్కరు వయో వృద్ధులను గౌరవించాలని

### హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

**నర్సాపూర్ నవంబర్ 24. ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పెద్దలైన వయోవృద్ధులను గౌరవించాలని హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ శోభ పేరిందేవి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ నిత్య జీవన యోగ సాధన సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎం పవర్ మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో గురుకుల పాఠశాల ఎన్సిసి విద్యార్థులతో ర్యాలీ తీశారు మూడు తరాల వారు అందరూ కలిసిమెలిసి ఉండాలంటూ గ్రామంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద జైపాల్, మాణిక్యం గౌడ్ ,యోగా గురుజీలు సురేందర్ గౌడ్ , చంద్రశేఖర్ గుప్తా, బిక్షపతి రెడ్డి ,రమణ రావు, కొండా రాములు తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ అందుకున్న దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తికి ఘన సన్మానం

**సదాశివపేట, నవంబర్ 24 ప్రభాతవార్త:** దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఆదివారం శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానంలో పట్టణ ప్రజలు, వారి భక్తులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య, వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో సత్సంగ సభ్యులు, ఇతర భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ జరపడం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగరావు అన్నారు. నంగునూర్‌లో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ఆగస్టు 1న వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు విషయంలో మాలలపై జరుగుతున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలన్నారు. డిసెంబరు 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు దాసరి రమేష్, రాగుల కృష్ణ, బడే రాజయ్య, రాగుల ఎల్లదాసు, పులి రవి, మహేందర్, బడే సాంబయ్య, రాగుల అశోక్, నరేష్, ప్రమోద్, కల్లాటి రమేష్, కిషోర్, బోడ నాగరాజు,రమేష్, దాసరి పెంటయ్య, సాయిశ్యామ్, బడే నరేష్, నీల చందు, ఎడ్ల అఖిల్, వినయ్,సంతు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి అండగా నిలిచిన చక్రధర్‌గౌడ్

**నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** నంగునూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నెల్లుట్ల జనార్ధన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ అండగా నిలిచారు. జనార్ధన్ గుండెపోటుతో వారం కిందట మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్‌గౌడ్ చక్రధర్‌గౌడ్‌కు తెలిపారు. దీంతో ఆయన స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

**–ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ సత్తయ్య**

**హుస్నాబాద్‌రూరల్ ,నవంబరు24 ,ప్రభాతవార్త**

ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభను హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాలలు,మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ గుడుమల్ల సత్తయ్య,బోజు రవిందర్‌లు అన్నారు.ఆదివారం రోజున పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం లీగల్ సేల్ అడ్వైజర్ సావుల రాజమౌళి,కన్వీనర్ సావుల శ్రీనివాస్,నాయకులు బాలయ్య,ర మేష్,కొమురయ య్,కనుకయ్య, రవిందర్, సంజీవ రావుతో పాటు తదితరులు ఉన్నారు.

## చౌటకూరు జడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటకూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో 2009-10లో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులు ఎక్కడెక్కడో వ్యాపారాలు, ఉద్యోగాలు, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అందరు కలిసి ఒక చోట చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధలు, పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువా, పూలమాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. గురువులతో కలిసి విద్యార్థులు ఆటపాటలతో రోజును సందడిగా గడిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### దేశభక్తి, సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్‌ది కీలక పాత్ర

**సైఫాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త:** దేశభక్తి, సామాజిక సేవ, ఉన్నత మైన విలువలను పెంపొందించడంలో ఎన్సిసితోపాటు ఎన్ఎస్ఎస్ దేశంలో కీలక పాత్ర పోషిస్తున్నదని నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజ శేఖర్ చెప్పారు. ఆదివారం నిజాం కళాశాలలో జరిగిన ఎన్సిసి డే సందర్భంగా ఆయన ప్రసంగించారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి



**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వేకువజామున వేద పండితులు వనదుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కులో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్ర మలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశే ఖర్, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది తగు బందోబస్తును నిర్వహించారు.

## ఐక్యమత్యానికి స్నేహభావానికి క్రీడలు దోహదం

**ఇబ్రహీంపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త :** క్రీడలతో యువత మధ్య ఐక్యమత్యానికి స్నేహభావానికి దోహదం చేస్తాయని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఆదివారం మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో జరిగిన ఏపీఎల్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, మంచాల సీఐ మధు లతో కలిసి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యాసనాల బారిన పడకుండా సన్మార్గంలో వెళ్లి గ్రామానికి మంచిపేరుతీసు కురావాలని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టడానికి యువకులు నడుం బిగించి తమతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మార బుగ్గరాములు, ఆర్ల శ్రీనివాస్, కంబాలపల్లి భాస్కర్, బుట్టి కృష్ణ, వస్పరి కుమార్, వెదిరే సికిందర్ రెడ్డి, రావుల రాఘవ, దుబ్బాక సూర్యం, కొండిగారి శ్రవణ్, చీమర్ల మహేష్,వివిధ జట్ల స్పాన్సర్లు, ఎపిఎల్ ఆర్గనైజర్లు, గ్రామస్తులు పాల్గొన్నా రు.

## ఆలయానికి మైక్ సెట్ బహుకరణ

**షాద్‌నగర్, నవంబరు 24 (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష (కేపీ) శ్యామల దంపతులు మైక్‌సెట్‌ను బహుకరించారు. మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కక్కునూరి వెంకటేష్ గుప్త అభ్యర్థన మేరకు అహుజా కంపెనీకి చెందిన మైక్‌సెట్‌ను బహుకరించారు. మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ హిందూ దేవాలయానికి తనవంతుగా సహాయం అందించడం పట్ల గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## కులగణన సర్వేను డేటా ఎంట్రీ చేస్తున్న అధికారులు



ఎడేటా ఎంట్రీ పరిశీలిస్తున్న యంపిడివో మహేశ్‌బాబు

**దోమ, నవంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిదిలోని 36 గ్రామ పంచాయతీల్లో చేపట్టుతున్నసామాజిక ఆర్థిక,రాజకీయ,ఉపాది,కులగణన ఇంటింటిసర్వే రిపోర్టులను అదికారులు డాటాఎంట్రిచేస్తున్నారు.మండలములో 94 మంది ఉపాద్యాయులు, ఎనుమనేటర్‌లతో నియమించి గ్రామాల్లోనిఇంటింటికి తిరిగి సర్వే జరుపున్నారు. మండలములోని 36 గ్రామపంచాయతీల్లో 11659 ఇండ్లను గుర్తించి ఇంటి వివరాలను సేకరణ కార్యక్రమము చేస్తున్నారు.ఈ సర్వే కార్యక్రమము ఈనెల 30 తేదికి ముగియనుండగా సర్వేకు సంబందించి రిపోర్టులు విడతల వారిగా అందిస్తు న్నారు.వచ్చిన రిపోర్టులను మండల పరిషత్ కార్యాలయములో డాటా ఎంట్రి చేపట్టు తున్నారు.ఈ విషయంపై ఆదివారం నాడు మండల పరిషత్ అబివృద్ది అదికారి మహేశ్ బాబు డాటా ఎంట్రిలను పరిశీలించారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంఆన్‌లైన్లో ఎంట్రి చేపట్టుతున్న తెలిపారు.డాటా ఎంట్రిలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలని ఆపరేటర్‌లకు సూచించారు. అనంతరం మండల పరిదిలోని బాస్పల్లి గ్రామములోఓటర్ల నమోదు సెంటర్లను డిప్యూటి తహసీల్‌దార్ నర్సిములతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రాజేశ్,ఆపరేటర్‌లు పాల్గోన్నారు.

### నర్సాపూర్ శివాలయంలో భక్తి శ్రద్దలతో అగ్ని హోత్ర కార్యక్రమం

**నర్సాపూర్ నవంబర్ 24. ప్రభాతవార్త.:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ రాజేశ్వర శివాలయం ప్రాంగణంలో ఈరోజు విశ్వ ఇంటర్నేషనల్ సెంటర్ శివపురి అక్కల్ పోర్ట్ జిల్లా సోలిపూర్ వారి ఆధ్వర్యంలోఅగ్ని హోత్ర కార్యక్రమంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో 100 మంది భక్తులు పాల్గొనడం జరిగింది. ఈసందర్బంగా నర్సాపూర్ శివాలయం పూజారి వీరప్ప గురూజీ మాట్లాడుతూ అగ్నిహోత్ర అనేది అనేక సమస్యలను దూరం చేయడంతో పాటు సుఖము శాంతి సమృద్ధి కలుగుతాయన్నారు. అగ్నిహోత్రం చేయడం వలన లోక కళ్యాణం జరుగుతుంది.ఈ అగ్నిహోత్ర చేసే సమయంలో వెలుపడే వాయువు మనం పీల్చుకోవడం వల్ల మనలో ఉన్న అవయవాలు శుద్ధి అయ్యి ఒత్తిడి తగ్గించి ఏకాగ్రత ఆలోచన సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. మంచి క్రమశిక్షణ అలవాటవుతుంది చెడు వ్యచనాలను దూరం చేస్తుందని బీపి, షుగర్ కంట్రోల్ చేస్తుందని తెలిపారు. ప్రతి రోజు మన ఇంటిలోఅగ్నిహోత్ర చేయడంతో ఇంటిలోకి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది దీంతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ఇంటిలో అగ్నిహోత్ర చేయడంవల్ల కుటుంభ సభ్యులందరు ఆరోగ్య పరంగా బాగుంటారనితెలిపారు ఈమేరకు ఇన్ని ప్రయోజనాలున్నాఈ అగ్నిహోత్రను తప్పకుండ ప్రతిరోజు ఉదయాన్నే ఆచరించాలని వీరప్పగురూజీ సూచించారు.ఈ అగ్నిహోత్ర లో మహిళలు ,భక్తులు పాల్గొని అగ్నిహోత్రం నిర్వహించి ప్రతిరోజు అగ్నిహోత్రం ఇళ్ళలో చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో వీరప్పగురూజీతో పాటు కుమ్మరి సంజీవ్, హన్మంతు రమణారావు, చౌటి మాధవీ జగదీశ్వర్, సురేందర్ ,రమేష్ ,శంకర్. జైపాల్, సంగమేష్ భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** పట్టణం శివారులోని పస్తాపూర్‌లోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో రామకృష్ణస్వామి ఆధ్వర్యంలో రవీందర్‌రెడ్డి స్వామి 18వ మహాపడిపూజను ఆదివారం భక్తి శ్రద్దలతో నేత్ర పర్వంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం ఆధ్యాత్మిక చింతనలో రోజులు గడపాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అయ్యప్పస్వామిని వేడుకున్నానన్నారు. అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు 15 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఆలయ కమిటి బాధ్యులు మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్‌గుప్తా, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ,పురుషోత్తంరెడ్డి, రాజ రమేష్, అమిత్‌కుమార్, నాగరాజ్, నరేష్‌రెడ్డి అయ్యప్పస్వామి, దేవాలయ కమిటి అధ్యక్షులు నీల రాజేశ్వర్, అయ్యప్పదీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం

**అక్కన్నపేట, నవంబరు24, ప్రభాతవార్త** మండలంలోని అంతకపేట గ్రామానికి చెందిన కామాద్రి మహేందర్ ఇటీవల తన ఇంటి పనుల నిర్మాణంలో ఇల్లుకు నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు కింద పడగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఆయన స్నేహితులు 1997-1998 పదవతరగతి బ్యాచ్‌కి చెందిన పెండల సురేందర్‌రెడ్డి,కోట సత్యంలు ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి స్నేహితునికి రూ 7వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

